# సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేజ్--1లో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**అమీన్‌పూర్, ఆగస్టు 22:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేజ్--1 కాలనీలో 2వ నంబరు అంతర్గత రహదారి నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి తమ సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేజ్--1లోని అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువలు తదితర మౌలిక వసతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న పనులను దశలవారీగా పూర్తి చేసి కాలనీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, బాల్ రాజ్, కొల్లూరు గోపాల్, తలరి రాములు, కొల్లూరి యాదగిరి, కాలనీవా సులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు. ప్రజాప్రతినిధుల సహకారంతో కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుంటామని స్థానికులు పేర్కొన్నారు.

# చేగుంట-మెదక్ రహదారిపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సలహాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై డీఎస్పీ సమీక్ష



**చేగుంట ఆగస్టు 22 మెదక్ టుడే న్యూస్**

చేగుంట-మెదక్ ప్రధాన రహదారిపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి సలహాలు, ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేగుంట, వడియారం, పోలంపల్లి గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచు లు ఆర్ ఓ బి బ్రిడ్జి నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. బ్రిడ్జి నిర్మాణ సమయంలో వాహనదారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేస్తామన్నారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ సైదా, ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, పోలంపల్లి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలోనే నిజమైన ఆనందం: మెగా యూత్ ఫోర్స్ వెస్ట్ జోన్ కన్వీనర్ దంగేటి సత్యనారాయణ

- చిరంజీవి ఆదర్శాలతోనే సేవా కార్యక్రమాలు
- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా పుట్టినరోజు వేడుకలు
- రక్తదానం, విద్యార్థులకు వాటర్ ఫిల్టర్, వైద్య శిబిరం నిర్వహణ





**పటాన్‌చెరు, ఆగస్టు 22:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు, సంబరాలు ఘనంగా నిర్వహించారు. మెగా యూత్ ఫోర్స్ వెస్ట్ జోన్ కన్వీనర్ దంగేటి సత్యనారాయణ పర్యవేక్షణలో శనివారం ఉదయం నుంచే అభిమానులు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 7 గంటలకు మియాపూర్‌లోని సాయిరంగా థియేటర్ వద్ద 50 అడుగుల చిరంజీవి భారీ కటౌట్‌ను ఏర్పాటు చేసి, బాణాసంచా కాలుస్తూ వేడుకలను ప్రారంభించారు. అనంతరం జూబ్లీహిల్స్ జ్యోతి థియేటర్, అశోక్ నగర్, పటాన్‌చెరు అంబేద్కర్ విగ్రహం, ఇస్నాపూర్ చౌరస్తా, రుద్రారం గణేష్ గడ్డ తదితర ప్రాంతాల్లో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మెగా యూత్ ఫోర్స్ వెస్ట్ జోన్ కన్వీనర్ దంగేటి సత్యనారాయణ మాట్లాడుతూ...మెగాస్టార్ చిరంజీవి కేవలం వెండితెరపైనే కాకుండా, బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, ఆక్సిజన్ బ్యాంకుల ద్వారా లక్షలాది మంది ప్రాణాలను కాపాడి నిజ జీవితంలోనూ రియల్ హీరోగా నిలిచారు. ఆయన చూపిన సేవా మార్గంలో నడవడమే అభిమానులుగా మాకు గర్వకారణం. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా పేదలకు, విద్యార్థులకు, ఆపదలో ఉన్నవారికి చేతనైన సాయం అందించడమే ఆయనకు ఇచ్చే అసలైన జన్మదిన కానుక. రానున్న రోజుల్లోనూ మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం" అని పేర్కొన్నారు. నిర్వహించిన సేవా కార్యక్రమాలు: రక్తదాన శిబిరం: సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి కేక్ కట్ చేశారు. పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్: జోగిపేట మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫికేషన్ ఫిల్టర్‌ను అందజేశారు. విద్యార్థులకు పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. వైద్య శిబిరం: బొల్లారంలో కేక్ కటింగ్ అనంతరం కౌసల్య నగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని (మెగా క్యాంప్) సందర్శించారు. ఈ కార్యక్రమాల్లో కన్వీనర్ దంగేటి సత్యనారాయణతో పాటు మెగా అభిమానులు శివరాజు, శర్మ, రామారావు, బుజ్జి, గణపతి రావు, సుబ్బారావు, అప్పారావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# చేగుంట శ్రీకృష్ణవేణిలో పాఠశాలలో ఘనంగా మాదిరి ఎన్నికలు



**చేగుంట ఆగస్టు 22 మెదక్ టుడే న్యూస్**

చేగుంట శ్రీకృష్ణవేణి పాఠశాలలో మాదిరి ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో షారుక్, ఖుషి ఘన విజయం సాధించారు. విజేతలను పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక ప్రత్యేకంగాఅభినందించారు. ఈసందర్భంగారేణుకమాట్లాడుతూ, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించడానికి ఈ మాదిరి ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ రహేమాన్, ఉపాధ్యాయులు సురేష్, నషీర్, భాస్కర్, క్రిష్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో 20 డార్క్ స్టోర్లపై టీజీ-సేఫ్ దాడులు - నిబంధనలు ఉల్లంఘించిన స్టోర్లకు నోటీసులు



**హైదరాబాద్:** ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థల డార్క్?స్టోర్లకు తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు గట్టి షాక్ ఇచ్చారు. నగరంలో నాణ్యతా ప్రమాణాలు గాలికి వదిలేసి, వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న డార్క్ స్టోర్లపై టీజీ-సేఫ్? అధికారులు దాడులు చేశారు. టీజీ సేఫ్ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలతో నగరంలో ఒకేసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భారీగా ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. డార్క్? స్టోర్లపై టీజీసేఫ్? మెరుపుదాడులు : టీజీసేఫ్ ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారి 10 ప్రత్యేక బృందాలతో, స్థానిక పోలీసులతో కలిసి సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. ప్రధానంగా క్యూర్ పరిధిలోని దాదాపు 20 డార్క్ స్టోర్లలో అధికారులు మెరుపు దాడులు చేశారు. ప్రముఖ డెలివరీ యాప్‌లైన యాప్?లకు చెందిన డార్క్ స్టోర్లనే లక్ష్యంగా చేసుకుని ఈ తనిఖీలు చేశారు. డెలివరీ వేగంపై చూపుతున్న శ్రద్ధ, స్టోర్లలో ఆహార పదార్థాల భద్రతపై చూపడం లేదన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అధికారుల తనిఖీల్లో విస్తుపోయే విషయాలు : డార్క్ స్టోర్లలో కనీస పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం లేదని అధికారులు గుర్తించారు. దుమ్ము, ధూళితో పాటు పరిశుభ్రత లేని వాతావరణంలో సరుకులను నిల్వ ఉంచుతున్నారని అధికారులు తనీఖీలల్లో వెల్లడైంది. గడువు ముగిసిన ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్స్‌ను అలాగే స్టోర్లలో ఉంచి వినియోగదారులకు పంపుతున్నట్లు అధికారులు ఆధారాలతో సహా పట్టుకున్నారు. నిల్వ ఉంచే ఉష్ణోగ్రతలు పాటించకపోవడం, పాడైపోయే వస్తువులను సరైన పద్ధతిలో నిర్వహించకపోవడం వంటి తీవ్ర అలసత్వాన్ని అధికారులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘనలపై నోటీసులు : ఆహార భద్రత చట్టాలను బహిరంగంగా ఉల్లంఘించిన సదరు డార్క్ స్టోర్ల నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా, నాణ్యతపై అనుమానం ఉన్న పలు ఆహార పదార్థాల శాంపిల్స్‌ను అధికారులు సేకరించి, ల్యాబ్‌లో పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించారు. ల్యాబ్ నివేదికలు రాగానే నిబంధనల ప్రకారం సదరు సంస్థలపై క్రిమినల్ కేసులు సహా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. వేగంగా డెలివరీ చేయడం ఎంత ముఖ్యమో, వినియోగదారులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడం అంతే ముఖ్యమని సూచించారు. భవిష్యత్తులోనూ డార్క్ స్టోర్లపై ౧+-చాూఖీజు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని ఆ విభాగం అధికారులు స్పష్టం చేశారు.

# అమీన్‌పూర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- రూ.8.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన






**అమీన్‌పూర్, ఆగస్టు 22:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం డివిజన్ పరిధిలోని రాజేంద్ర రెడ్డి కాలనీ, సాయి అంబిక కాలనీ, పిఎన్‌ఆర్ కాలనీ, నరేంద్ర నగర్, సాయిరామ్ ఎంక్లేవ్, శంకర్ గ్రీన్ హోమ్స్, బృందావన్ టీచర్స్ కాలనీ, నవ్య నందనవనం, నర్రేగూడెం రాజీవ్ గృహకల్ప కాలనీలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. మొత్తం రూ.8.19 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మాట్లాడుతూ..తాగునీటి సమస్యకు పరిష్కారం: దశాబ్దాలుగా ఉన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని, కొత్త కాలనీలకూ త్వరలోనే మంచినీటి సరఫరా అందిస్తామన్నారు. విద్యుత్, పారిశుద్ధ్యం: పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్లు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని, పారిశుద్ధ్య నిర్వహణకు అదనపు సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ: కాలనీల్లోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఆక్రమణలకు గురికాకుండా చూస్తూ ఆహ్లాదకరమైన పార్కులుగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల భాగస్వామ్యం: అభివృద్ధి పనుల నాణ్యతను ప్రజలే పర్యవేక్షించాలని, అవసరమైన చోట అదనపు నిధులు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానంద్, డీఈ వెంకట రమణ, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, బిజిలి రాజు, కొల్లూరు మల్లేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి కొల్లూరి గోపాల్, తలరి రాములు, యూనిస్, చంద్రశేఖర్, జగదీ ష్, కొల్లూరు యాదగిరి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రెసిడెంట్స్ గోపి, భవాని శంకర్, సుబ్బారావు, మహేష్, పాల్గొన్నారు.

